https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

• అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం / మార్చి 27 / 2023

https://vijayamdaily.com

# పదికి పది గెలుస్తాం



- ఈసారి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ హవా
- కార్యకర్తలకు అండగా ఉంటా
- ఖమ్మం టూ టౌన్ పార్టీ విస్తృత సమ్మేళనంలో బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు

2లో..

**ఖమ్మం, మార్చి 26(విజయం న్యూస్):** రానున్న ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలోపదికి పది సీట్లు బీఆర్ఎస్ పార్టీ సొంతం చేసుకోవటం ఖాయమని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని దోరేపల్లి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ముఖ్య కార్యకర్తల ,ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసారి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అన్ని సీట్లులో హవా కొనసాగిస్తుందని తెలిపారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని, కెసిఆర్ ముఖ్యమంత్రి అని తెలిపారు. మన నాయకుడు కెసిఆర్ వల్లనే మనకి ప్రజల్లో ఈ గౌరవం దక్కిందని, ఇదంతా కార్యకర్తల కృషి వల్లనే సాధ్యమైందన్నారు. కార్యకర్తల కష్టంలో ఎల్లవేళలా అండగా ఉంటానని నామ స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి రాబోయే ఎన్నికల్లో సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని, మళ్లీ ఇంతకు మించిన అభివృద్ధి కావాలంటే ఖచ్చితంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే శరణ్యమన్నారు. కార్యకర్తలందరి కష్టం వల్ల పువ్వాడకు మంత్రి పదవి, తనకు లోక్సభలో ఫ్లోర్ లీడర్ పదవి లభించిందని తెలిపారు. ఇదంతా కెసిఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. 70 ఏళ్ళలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిది నెలల్లోనే చేసి చూపించిన ఘనత దేశంలో ఒక్క కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందని తెలిపారు . ఖమ్మంలో కూడా అభివృద్ధి బ్రహ్మాండంగా జరిగిందని తెలిపారు.

## మిత్రుడి పాడే మోసిన
# మంత్రి పువ్వాడ

### మిత్రుడికి అంతిమ వీడ్కోలు పలికిన మంత్రి పువ్వాడ..
### పాడి మోసి పాత జ్ఞాపకాలను తలచుకుని కంతటడి పెట్టుకున్న మంత్రి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)



3లో..

తన బాల్య ప్రియ మిత్రుడైన కొల్లి శ్రీధర్ అకాల మరణం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి తనను కలచివేసిందని తంటతడి పెట్టుకున్నారు. శ్రీనగర్ కాలనీ నందు తన నివాసం వద్ద ఉంచిన పార్థివ దేహాన్ని మంత్రి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. అనంతరం అన్ని తానై దగ్గరైంది అంతిమ వీడుకోలు ఏర్పాట్లను దెగ్గరుండి పాలుపంచుకున్నారు. ఇంటి ప్రాంగణం మొత్తం విషాదచాయలు అలుముకున్నాయి. దివంగత శ్రీధర్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కంటతడి పెట్టుకుని భావోద్వేగానికి లోనయ్యారు. సుదీర్ఘకాలంగా మమత వైద్య సంస్థల్లో

# కేసీఆర్ వల్లే నేడు తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి

- కేసిఆర్ అమలు చేస్తున్న పథకాలు,అభివృద్ధి దేశంలో ఎక్కడా లేదు
- కేవలం 8ఏళ్లలోనే ప్రజల జీవన శైలిలో మార్పు వచ్చింది
- బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలి
- బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ

2లో..

## అక్రమ కలప వ్యాపారం
# నాది కాదు

- అన్ని అనుమతులతో కట్టెకోత మిషన్ నడుపుకుంటున్నాను
- బిజెపి జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణకి వ్యాపారానికి సంబంధమే లేదు
- గాడికొయ్య హనుమంతరావు చేసేవి తప్పుడు ఆరోపణలు
- విలేకరుల సమావేశంలో బండి లక్ష్మణ్ ఆవేదన

2లో..



## ఖమ్మం గడ్డా
# కాంగ్రెస్‌కు అడ్డా

- రాబోయే ఎన్నికల్లో అధికారం మనదే
- అందరు కష్టపడి పనిచేయండి
- గ్రామాల్లో పర్యటించండి
- రాహుల్ గాంధీ సభ్యత్వ రద్దు దుర్మార్గం
- కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ మాణిక్యరావుఠాక్రే
- ఖమ్మంలో బీజేపీకి చోటు లేదు రేణుక చౌదరి

2లో..



# ఖమ్మం గడ్డా కాంగ్రెస్‌కు అడ్డా



(వైరా/ఖమ్మం, కూసుమంచి-విజయంన్యూస్)

ఖమ్మం అడ్డా, కాంగ్రెస్‌కు అడ్డా అని, రాబోయే ఎన్నికల్లో పదికిపది సీట్లను గెలిపించేందుకు కాంగ్రెస్ శ్రేణులు సైనికులుగా మారాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాక్రే పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడోయాత్ర కార్యక్రమాన్ని రామూర్తి నాయక్, కట్ల రంగారావు అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఠాక్రే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, అధాని, అంబానిలకు కేంద్రబడ్జెట్ అంతా ప్రజల ధనాన్ని అంటగడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్ వేదికగా ప్రధాని నరేంద్రమోడీకి, అధాని, అంబానిలతో స్నేహాన్ని, వారు కొల్లగొడుతున్న ప్రజాధనాన్ని ప్రశ్నించినందుకు కక్ష్యకట్టి రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేశారని ఆరోపించారు. రాజకీయ స్వార్థం కోసమే రాహుల్ గాంధీపై వేటు వేశారని, ఆయన రాహుల్ గాంధీ భయపడేది లేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. కేంద్రప్రభుత్వం రాహుల్ గాంధీని చూస్తే భయపడిపోతున్నారని, అందుకే ఆయన్ను పార్లమెంట్ లోకి రాకుండా కుట్రపూరిత నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీకి దేశమంతా మద్దతుగా ఉందని, రాబోయే రోజుల్లో కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, రాహుల్ గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలను తీసుకుంటుందన్నారు. పార్టీ శ్రేణులందరు అందుకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### ఖమ్మంలో కాంగ్రెస్ దే విజయం : రేణుక

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీ రికార్డు విజయం సొంతం చేసుకోబోతుందని, పదికిపది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని కేంద్రమాజీ మంత్రి రేణుకచౌదరి జోస్యం చెప్పారు. వైరాలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. ఖమ్మం లో బిజెపి కి చోటు లేదని, ఒక్కస్థానంలో కూడా డిపాజిట్ లు రావని ఆరోపించారు. బీజేపీ నాయకులు ఎగిరేగిరి పడుతున్నారని, ఎంత ఎగిరిన గద్దలపాలు కావడం కాయమన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అడ్డాఅని, ఉమ్మడి జిల్లాలో పది పదికి సీట్లు గెలుచుకుంటామని తెల్చి చెప్పారు. మొదటి నుంచి ఖమ్మం కాంగ్రెస్ కు పట్టు ఉన్న జిల్లా అని, నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఖమ్మం జిల్లాను కాపాడుకుంటానని తెలిపారు. ప్రతి కార్యకర్త కు అండగా ఉంటానని, కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి బీ అర్ ఎస్ పార్టీ లోకి వెళ్ళిన ఎమ్మెల్యే లను వదిలి పెట్టబోమని తెల్చిచెప్పారు. తెలంగాణ లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.అందుకే పార్టీ శ్రేణులందరు ఈ ఆరు నెలల పాటు నిద్రహారాలు లేకుండా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో ఓ దుష్టుడు, దుర్మార్గుడు మంత్రిగా పనిచేస్తూ గుట్టలను అక్రమించి మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని విమ్మర్శించారు. బీఆర్ఎస్ పార్టీనేత సీఎం కేసీఆర్ ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోడీలకు, గాడీలకు భయపడే ప్రసక్తే లేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ పోరాట స్పూర్తి స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ పోరాట స్పూర్తిని గుర్తు చేస్తుందని కొనియాడారు.దేశంలోనే బీజేపీ యేతర పార్టీలన్ని ఏకమై రాహుల్ గాంధీకి అండగా ఉండాలన్నారు.

### భారీ ర్యాలీ.. ఘనస్వాగతం

వైరాలో జరిగే హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవహరాల ఇన్ చార్జ్ మాణిక్యరావు ఠాక్రే, మాజీ కేంద్రమంత్రి రేణుకచౌదరి, మరో ఇంచార్జ్ చౌదరి ఖమ్మం జిల్లాకు వస్తుండగా కూసుమంచి మండలంలోని జిల్లా సరిహద్దులోని నాయకన్గూడెం వద్ద నాయకులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్, జిల్లా పార్టీ నాయకులు ఠాక్రేను, రేణుక చౌదరిని ఘనంగా సన్మానించారు. అనంతరం పాలేరు గ్రామంలో రామసహాయం మాదవిరెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు.

### వైరాలో సంబురంగా

వైరా నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యఅతిథులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. డప్పులు, బోనాలు, కోలాట బ్రుందాలతో బాదావత్ రామూర్తి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. వైరాలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు మాణిక్యరావు ఠాక్రెతో పాటు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, రోహిత్ చౌదరి, నదీమ్ జావెద్ లకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ ముఖ్యనాయకులు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ ముఖ్యనేతలు వైరాకు రావటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సహం ఉప్పొంగింది. ఈ కార్యక్రమంలో మానకొండ రాధాక్రిష్ణ, ఎడవల్లి క్రిష్ణ, లక్కినేని సుదర్శన్, పగడాల మంజుల, మానవతరాయ్, కట్ల సంతోష్, సూరంపల్లి రామారావు, వేణుగోపాల్, సుష్మాబేగం తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ వల్లే నేడు తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గారు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం వల్లే నేడు తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి చెందింది అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరం దోరేపల్లి ఫంక్షన్ హాల్ నందు జరిగిన బిఆర్ఎస్ పార్టీ 2టౌన్ కమిటి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను ఇక్కడ ఓ పండుగ వాతావరణంలో ఇంటిల్లిపాదితో అందర్నీ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, గారు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ల ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారా నేడు నాకు ఇంత పెద్ద కుటుంబాన్ని ఇచ్చిన కేసీఅర్ గారికి మొదటిగా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, ఎవరైనా నాతో పాటుగా కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని స్పష్టం చేశారు. పార్టీ పట్ల విధేయత, నాయకుని మాట జవదాటకుండా పూర్తి విశ్వాసంగా ఉండడం, ఎన్నుకున్న ప్రజలకు,నమ్ముకున్న కార్యకర్తలకు సేవ చేయాలి అని సూచించారు. మీ ప్రేమ, అభిమానం వల్లే నేడు నేను ఇక్కడ ఉన్నానని, మీ అజయ్ అన్న ఎమ్మెల్యేగా చేసుకోవాలి అని మీరు అనుకున్నారు కాబట్టే నేను గెలిచాను.. గెలిచాను కాబట్టే ముఖ్యమంత్రి కేసీఅర్ నాకు మంత్రిగా పని చేయగలిగే అవకాశం కల్పించారు అని అన్నారు. ప్రతి గడపకు కేసిఆర్ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఎవరు మంచి చేస్తున్నారో.. ఎవరు మాటలు చెప్తున్నారో విజ్ఞులైన ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. నగరంలో వేల మందికి ఆసరా పెన్షన్ లు ఇస్తున్నాం, కళ్యాణ లక్ష్మీ, షాదిముభరక్ పథకాలను ద్విచక్ర వాహనంపై ఇంటింటికి వెళ్లి ఇస్తున్నాం.. ఇలా మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక పథకాలు ప్రతి గడపకు అందిస్తున్నామన్నారు. రైతులు,పేద ప్రజల పక్షాన నిలబడ్డ కేసిఆర్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్న కేంద్ర బీజేపీపై ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. మన పార్టీ మూడవ సారి హ్యాట్రిక్ కొట్టాలని, అందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ఇప్పటి వరకు మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్తేనే చాలు అని అన్నారు. త్వరలో ఎన్నికలు రానున్నాయని కొత్త కొత్త పగటి వేషగాళ్లు ఇళ్లకు వస్తుంటారని, వారి మాటలు నమ్మొద్దని, బీజేపీ, కాంగ్రెస్ అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ శ్రేణులు సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులకు భోజనాలు వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, సూడా ఛైర్మెన్ విజయ్, ఏఎంసీ ఛైర్మన్ శ్వేత, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

# అక్రమ కలప వ్యాపారం నాది కాదు

ఖమ్మం, మార్చి 26(విజయం న్యూస్):

అక్రమ కలప వ్యాపారం నాది కాదని, అన్ని అనుమతులతో గత 25 ఏళ్లుగా కట్టేకోత మిషన్ నడుపుకుంటున్నానని, నేను బీజేపీ కార్యకర్తను. కావాలనే పార్టీకి చెడ్డపేరు తేవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బోనకల్లు గ్రామానికి చెందిన బండి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బండి లక్ష్మణ్ మాట్లాడుతూ.. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన గాడికొయ్య హనుమంతరావు నా దగ్గర పదేండ్లుగా పని చేశాడని పేర్కొన్నారు. హనుమంతరావుపై అనేక ఆరోపణలు, పోలీస్ స్టేషన్లలో కేసులు అవుతుంటే పనిలో నుండి తీసేసానని దానిని దృష్టిలో పెట్టుకొని గత 20 సంవత్సరాలుగా బిజెపిలో కార్యకర్తగా పనిచేస్తున్న నన్ను, బిజెపి జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణను అక్రమ వ్యాపారం చేస్తున్నారనే నెపంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. రావినూతల గ్రామంలో పెట్రోల్ బంక్ పక్కన సర్వేనెంబర్ 130 ఆ లో ఎకరం భూమిని పిట్టల దుర్గారావు, గాడికొయ్య హనుమంతరావులు ఆక్రమించుకోగా అదే గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవారు ఆ స్థలం మాదని రేకులు వేసుకున్నారు. ఆ రేకులు నేను ఇచ్చాననే అనుమానంతో దుర్గారావు అనే వ్యక్తి కక్షకట్టి హనుమంతరావుతో నాపై దాడి చేయించాడని, దీనిపై బోనకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని బిజెపిలో కార్యకర్తగా పనిచేస్తున్న నాపై, జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# పదికి పది సీట్లు గెలుస్తాం

మొదటి పేజీ తరువాయి..

పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు అందరికీ అవకాశాలు కల్పించిన కెసిఆర్ కు రాబోయే రోజుల్లో మరింత అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలను, సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని ఆమె తెలిపారు. మాయ మాటలు, మోసపు మాటలు చెప్పేవారిని తిప్పికొట్టి, ఎండగట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 57 వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని, ఒక్క ఖమ్మం నగరంలోనే 1200 కోట్ల మేరకు అభివృద్ధి చేయడం జరిగిందని నామ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం అనేక విధాలుగా నష్టపోతుందని అన్నారు. పార్లమెంట్లో అదానీ అంశంపై జేపీసీ వేయాలని పట్టుబడుతున్న తమ గొంతు నొక్కుతున్నారని అన్నారు. కావాలని సభను వాయిదా వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని చెప్పారు. శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ సభలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఆర్ జె సి కృష్ణ , మేయర్ నీరజ ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత,మోరంపూడి ప్రసాద్, చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నామతో రైతులు భేటీ

విజయవాడ - ఖమ్మం గ్రీన్ హైవే భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి మధిర, ఎరుపాలెం మండలం రేమిడిచర్ల చుట్టుపక్కల గ్రామాల రైతులుఆదివారం ఖమ్మంలోని నెహ్రూ నగర్ లో స్వగృహంలో ఎంపీ నామ నాగేశ్వరావుతో భేటీ అయ్యారు.ఈసందర్భంగా గ్రీన్ హైవే నిర్మాణంలో కోల్పోతున్న భూములకు సంబంధించిన సమస్యలను నామ దృష్టికి తీసుకొచ్చారు. కేంద్రంతో మాట్లాడి తమ సమస్యను త్వరగా పరిష్కరించాలని రైతులు నామను కోరారు. నామ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడడంతో పాటు కేంద్రమంత్రి తోను, సంబంధిత కేంద్ర అధికారులతోనూ ఈ విషయమై మాట్లాడి, సత్వరమే సమస్యలను పరిష్కరిస్తానని నామ రైతులకు హామీ ఇచ్చారు. ఈ భేటీలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు ,మధిర, రేమిడిచర్ల గ్రామాలకు చెందిన గ్రీన్ హైవే బాధిత రైతులు సామినేని పరమేశ్వర రావు, గురువయ్య, భుజంగరావు, నరసింహారావు, శివ నారాయణ ,సింహాద్రి వెంకయ్య, సాయిరాం తదితరులు నామ తో భేటీ అయ్యారు.

# జన చైతన్య యాత్రలు జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు..!



- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, మార్చి 26 (విజయంన్యూస్):

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రలు ఈనెల 17 తేదీ నుండి హన్మకొండలో ప్రారంభమయ్యాయి. జన చైతన్య యాత్రలు ఖమ్మం జిల్లాలో మార్చి 21 న ఏన్కూరు మండలంలోకి ప్రవేశించి, 25వ తేదీ నేలకొండపల్లి వరకు ఐదు రోజుల పాటు 13 సెంటర్లలో బహిరంగ సభలు జరిగాయి. భారీగా ప్రజలు హాజరు అయ్యారు. జిల్లాలో 350 కిలోమీటర్లు వరకు సాగినది. జన చైతన్య బస్సు యాత్ర జిల్లాలో విజయవంతంగా జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తన ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర జిల్లాలో చాలా ఉత్సాహభరితంగా జరిగిందని, సభలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి తదితరపార్టీలు, ఇతర



ప్రజా సంఘాల నాయకులు సంఘీభావంగా యాత్ర లో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన అనేకమంది ప్రజా ప్రతినిధులు కూడా సంఘీభావంగా పాల్గొని జనచైతన్య యాత్రలను జయప్రదం చేశారు. జన చైతన్య యాత్రలో పాల్గొన్న ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులకు, నాయకులకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తన ప్రకటనలో ఆయన తెలిపారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు...**

ఖమ్మం నగరం, 1టౌన్ ప్రాంతం లోని నిజాంపేటకు చెందిన బండి రమేష్‌కు ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు సహాయనిధి చెక్కు అందజేయడం జరిగిందని తెలియజేశారు. లబ్ధిదారుడు బండి రమేష్, సిపిఎం పార్టీకి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్. ప్రకాష్, కొండల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మచ్చ శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించిన మేకల మల్లిబాబు

(కొత్తగూడెం-విజయం న్యూస్)

కత్తిపోట్లతో హత్యాయత్నానికి గురై కొత్తగూడెం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ను అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ హత్య ప్రయత్నం చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, తన సొంత డబ్బులతో ఐదు కోట్ల రూపాయలతో ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయమును నిర్మిస్తున్నారని, మచ్చ శ్రీనివాస్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంతమంది ప్రోత్సాహంతో దుండగులు భౌతికంగాదాడి హత్య చేయాలని చూడటం దుర్మార్గమైన చేష్టలుగా, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు.వారిపై 307 యాక్ట్ ప్రకారం చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో అఖిలభారత యాదవ మహాసభ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనారిటీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ వల్లపు యాకయ్య, కోదాడ శ్రీను, నక్కన బోయిన శ్రీనివాస్, పుట్ట ఉపేందర్, యాదవ్ మహాసభ రాష్ట్ర నాయకులు వెంకన్న యాదవ్, ప్రభాకర్, వెంకన్న, సుంకర బోయిన సత్యనారాయణ, మరియు యాదవ సంఘం నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మిత్రుడి పాడె మోసిన మంత్రి పువ్వాడ

మొదటి పేజీ తరువాయి..

వారు అందించిన సేవలను, వారితో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తన ప్రియ మిత్రుడు ఇక లేదు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నా అని, మొహంలో చెరగని చిరునవ్వుతో చిందిస్తూ ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడని..తాను ఇక మా మధ్య లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. శ్రీధర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, వారి



కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అంతిమ వీడ్కోలులో పాల్గొని పాడెని మోశారు. జోహార్ శ్రీధర్ అంటూ నినాదాలు చేసూ ముందుకు కదిలారు. అనంతరం కల్వోడ్డు వైకుంఠధామం నందు అంత్యక్రియల్లో స్వయంగా పాల్గొన్నారు.

# కల్లూరులో హాథ్ సే హాథ్ జోడో యాత్రకు బ్రహ్మరథం

- 24వ రోజు కొనసాగిన జోడో యాత్ర
- ముఖ్యఅతిథిగా హాజరైన సంభాని చంద్రశేఖర్

(సత్తుపల్లి-విజయం న్యూస్)

ఏఐసీసీ సభ్యులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ నాయకులు,కార్యకర్తలతో కలిసి హాత్ సే హాత్ జోడోయాత్ర ఆదివారం సాయంత్రం కల్లూరు మండలంలోని ముచ్చవరం గ్రామ ప్రజలతో చేయి చేయి కలుపుతూ, గడప గడపకు తిరుగుతూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,రాహుల్ గాంధీ గారి సందేశ పత్రాన్ని అందిస్తూ యాత్రను సాగిస్తున్నారు. 9 ఏళ్ల దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంట్ బిల్లులు మోత మోగుతుందని, గ్యాస్ సిలిండర్ ధర ఆకాశానంటిందని , నిత్యావసర సరుకులు అందడం లేదని, పంటకు గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ గోడును సంభాని తో వెళ్లబుచ్చుకుంటున్నారు. ఇందిరమ్మ పథకాలు రావాలంటే బీఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ పాలన రావాలని కోరారు. ఈ సందర్భంగా సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని ప్రజా వ్యతిరేక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు.కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని పండుగలా చూశారని తెలిపారు. అయితే, ప్రస్తుతం పనికిరాని ఆంక్షలతో రైతులపై బీఆర్ఎస్ భారం మోపుతోందని పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని,లక్షల ఇందిరమ్మ ఇళ్ళు, వేలకోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేశామని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం తెచ్చామని, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని, రూ.500లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రూ.2లక్షల వరకు రుణమాఫీ కల్పిస్తామని, రైతులకు కరెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ తదితర పథకాలను అమలు చేస్తామని అన్నారు. అధికార పార్టీ నాయకులు అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు టిఆర్ఎస్ పాలనతో విసుగు చెంది యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారంటే ఇందిరమ్మ రాజ్యం ,రైతు రాజ్యం రావాలనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రజల ఆశయాలను తీరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కీసర శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి పుల్లారావు, దారా రంగా, చుక్కా, పోతురాజు నరేంద్ర, శీలం జమలయ్య, శీలం రాములు, కృష్ణయ్య, శీలం పెద్ద దర్గయ్య, గోను కృష్ణ యాదవ్, శీలం నరసింహా రావు, సాదం వెంకటేశ్వరరావు, గోను భద్రయ్య ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



# మాజీ సర్పంచ్ గంధసిరి నారాయణకి ఘన నివాళి

**తిరుమలాయపాలెం, 26 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో మాజీ సర్పంచ్ గంధసిరి నారాయణ 16 మార్చి 2023 గురువారం మరణించిన విషయము



విధితమే ఆయన దశదినకర్మ కు హాజరైన పలు పార్టీల నాయకులు పెద్దలు ఘనంగా నివాళులు అర్పించారు గంధసిరి నారాయణ నిరక్షరాసుడైన తనకున్న తెలివితేటలతో వ్యవసాయం నిర్వహించేవాడు మొదట రాజకీయంగా తెలుగుదేశం పార్టీతో ప్రయాణం సాగించి , 2001లో రామ సహాయం నరేష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి జై కొట్టి గ్రామ సర్పంచ్ గా గెలిచి 2005వ సంవత్సరం వరకు విధులను నిర్వర్తించాడు. కార్యక్రమానికి హాజరైన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి మాట్లాడుతూ నారాయణకు చదువు లేకపోయినా మంచి రాజకీయ నాయకుడిగా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ఉంటూ ప్రజలకు రాజకీయ నేర్పరిగా జీవించాడని వారి ముగ్గురు కుమారులు నాగయ్య, సురేష్, శ్రీనివాస్ లను క్రమశిక్షణగా పెంచి ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వని నేర్పరని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వైఎస్ఆర్ షర్మిల వ్యక్తిగత సలహాదారుడు రవీందర్ రెడ్డి, సుబ్లేడు గ్రామ సర్పంచ్ పొలెపొంగు సంజీవయ్య, గ్రామ సెక్రెటరీ రాజకుమార్, హస్నాబాద్ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, మహమ్మదాపురం సర్పంచ్ సునీత నరసయ్య, ఉప సర్పంచ్ వెంకటనారాయణ, మాజీ సర్పంచులు భూక్య వీరన్న, పంతులు నాయక్ ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య, చారి సైదులు, గోపగాని శంకర్ రావు, మల్లెల రామనాథం,సుమన్ రెడ్డి, ఫార్మసిస్ట్ లింగమూర్తి, వి.వీరన్న కూరపాటి విజయ్ కుమార్, గుంజ ఎలమంద, కంచం వీరన్న, గంధసిరి నారాయణ, సత్యం,బాలరాజు, సత్యనారాయణ పలు పార్టీల నాయకులు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించారు..

## ఠాక్రేకు స్వాగతం పలికిన మద్ది శ్రీనివాస్ రెడ్డి

**(కూసుమంచి-విజయంన్యూస్)**



మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గంలో జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవహరాల ఇన్ చార్జ్ మాణిక్యారావ్ ఠాక్రే, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లాకు వస్తుండగా, కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో గ్రామం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పాలేరు నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాణిక్యారావ్ ఠాక్రేకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు బుకేనిచ్చి, శాలువతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోచ్చేందుకు ప్రయత్నం చేయాలని, పార్టీ నాయకత్వాన్ని ఐక్యం చేసేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్సెన్, మామిడి వెంకన్న,

# వేంసూరు మండలంలో పొంగులేటి పర్యటన



**(వేంసూరు-విజయంన్యూస్):**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వేంసూరు మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వేంసూరు మండలంలోని చౌడవరం, చౌడవరం తండా, బీరపల్లి, అడసర్లపాడు, అడవి రామన్నపాలెం, చిన్నమల్లెల గ్రామాలను సందర్శించారు. చౌడవరం, చౌడవరం తండా గ్రామాల్లోని రామాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. బీరపల్లి, అడసర్లపాడు, చిన్నమల్లెల గ్రామాల్లో ఇటీవల వివాహం అయిన నూతన వధూవరులను ఆశీర్వదించి నిండునూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. మందపాటి వెంకట్ రెడ్డి కుమారుని పంచెకట్టు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అడవి రామన్నపాలెంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను అందచేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అట్లూరి సత్యనారాయణ రెడ్డి, రావి సత్యనారాయణ, బండి వెంకటేశ్వర రెడ్డి, కె. రంగారెడ్డి, వెంకటప్పారెడ్డి, గాయం రాంబాబు, మల్లెల నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ బాషా, సర్పంచ్ నాగులు, నాను, జంగా జమలయ్య, వల్లూరి నరసింహా రెడ్డి, బండి శ్రీనివాస రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడిపర్తి శ్రీనివాసరావు, సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, కె. వెంకటేశ్వర రెడ్డి, సీతా రెడ్డి, బండారి శ్రీను, ఈలప్రోలు వెంకటేశ్వరరావు, జమ్ముల కోటిస్వామి, జమ్ముల శ్రీనివాస రావు, వసంతరావు తదితరులు ఉన్నారు.

### తల్లాడ మండలంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తల్లాడ మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తల్లాడ మండలంలోని మిట్టపల్లి, నారాయణపురం, ముజ్జునూరు, రంగాపురం గ్రామాలను సందర్శించారు. మిట్టపల్లి గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఆర్థిక సాయాలను అందజేశారు. ఇటీవల వివాహం చేసుకున్న పలు నూతన జంటలను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను



కానుకగా అందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, నారపోగు వెంకటేశ్వర్లు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, యరమల వెంకటేశ్వర రెడ్డి, ఎర్రి నర్సింహారావు, తుమ్మలపల్లి రమేష్, గౌడుగునూరి లక్ష్మీరెడ్డి, పొట్టేటి సంధ్యారాణి, అయిలూరి రాజశేఖర్ రెడ్డి, పోట్రు శ్రీను, మైబూ తదితరులు ఉన్నారు.

# బీసీ జర్నలిస్టులారా ఛలో హైదరాబాద్




**- ఏప్రిల్ 8న బీసీ జర్నలిస్టుల మహా సమ్మేళనం**

**(ఖమ్మం,రఘునాథపాలెం-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జర్నలిస్టులను సంఘటితం చేసి, అందరినీ ఐక్యం చేయడమే లక్ష్యం గా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో భారీ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఏప్రిల్ 8వ తేదీన జరగనున్న ఈ మహాసమ్మేళనానికి రాష్ట్రంలోని బీసీ జర్నలిస్టులందరూ తరలిరావాలని బీసీ జర్నలిస్టుల పెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ సభ్యులు సంఘం సూర్యా రావు నాగ పరిమిళ పిలుపునిచ్చారు. మన తెలంగాణ వాస్తవ్యులు, అంతర్జాతీయ పాత్రికేయ ప్రముఖులు ఎస్.వెంకట్ నారాయణ, తమిళనాడు పెరియార్ బీసీ ఉద్యమ నేత వీరమని తదితర ప్రముఖులు ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని రాష్ట్రం నలుమూలలకు చెందిన బీసీ జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకురావడమే ఆశయంగా బీసీ సమాజ్ జర్నలిస్టుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లాల వారీగా పర్యటనలు సాగించడం జరుగుతోందని అందులో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లాకు విచ్చేసామని వారు తెలిపారు. అన్ని రంగాల్లో మాదిరిగానే జర్నలిజంలో కూడా బీసీ జర్నలిస్టులు బయటకు చెప్పుకోలేని సమస్యలను ఎదుర్కొంటున్నట్టు గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం కోసం అపెక్స్ కమిటీని కూడా నియమించామని. ఈ క్రమంలోనే.. బీసీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి రూపొందించాల్సిన కార్యాచరణ గురించి జిల్లాల వారీగా జర్నలిస్టులను భాగస్వా ములను చేస్తూ చర్చిస్తున్నామని వారు తెలిపారు. అందులో భాగంగానే ఇవాళ ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టులతో సమావేశం నిర్వహించామని. ఏప్రిల్ 8న జరగనున్న బీసీ మహా సమ్మేళనానికి అత్యధిక సంఖ్యలో బీసీ జర్నలిస్టులు హాజరుకావడమే లక్ష్యంగా ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రెస్ క్లబ్ లో సమాలోచనలు జరిగాయని వారు తెలిపారు. ఈ సమ్మేళనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ జర్నలిస్టులు తరలివచ్చేందుకు సంసిద్ధులయ్యారని వారు తెలిపారు. బీసీ సమాజ్ జర్నలిస్టుల కమిటీ.. ఖమ్మం ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా న్యూస్9 తెలంగాణ న్యూస్ చానల్ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి.. తాళ్ళపల్లి రామకృష్ణ ని నియమించడం జరిగిందని వారు తెలిపారు.



## డాక్టరైన మంత్రి పువ్వాడ

**- సీ.పీ.ఆర్ శిక్షణను ప్రారంభించిన మంత్రి పువ్వాడ**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని ప్రాణాపాయం బారి నుండి కాపాడేందుకు వీలుగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వివిధ వర్గాల వారికి చేపడుతున్న వర్గాల సీ.పీ.ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం దోరేపల్లి ఫంక్షన్ హాల్ నందు జరిగిన బీఆర్ఎస్ పార్టీ టూ టౌన్ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవగాహన కల్పించారు. ఆకస్మికంగా గుండెపోటుతో ప్రాణాపాయ స్థితికి చేరిన వారికి సీ.పీ.ఆర్ ప్రక్రియను ఎలా అందించాలనే దానిపై ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ..సీపీఆర్ అనే చిన్న ప్రక్రియ ద్వారా ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని గమనించిన వెంటనే, ఏమాత్రం తాత్సారం చేయకుండా సీపీఆర్ ప్రక్రియను అమలు చేయాలని సూచించారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ 'శుభవార్త'

- అందుబాటులోకి కొత్త ఏసీ స్లీపర్ బస్సులు..!
- మెరుగైన రవాణా కోసం అధునాతన బస్సులు.. శాఖ మంత్రి ఆదేశాలతో సిద్ధం చేసిన అధికారులు.
- రాష్ట్రంలో తొలిసారిగా వాడకంలోకి తెస్తోన్న టీఎస్ఆర్టీసీ.
- ఏసీ స్లీపర్ బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి'గా నామకరణం.
- ఎల్బీనగర్ లో రేపు కొత్త ఏసీ స్లీపర్ బస్సులు లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది.. ఇప్పటికే అనేక రకాల కొత్తకొత్త పథకాలను,కొత్తబస్సులను ప్రవేశపెడుతున్న ఆర్టీసీ, మరోసారి ఏసీ బస్సులను రంగంలోకి దింపింది. ప్రయాణికుల సౌకర్యార్థం హైటెక్ హంగులతో తొలిసారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అందుబాటులోకి తీసుకువస్తోంది. మారుతున్న జీవన ప్రమాణాలను అనుగుణంగా ప్రజా రవాణాలో మెరుగైన సేవలు, వసతులతో కూడిన ప్రయాణం ను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు సంస్థ ఉన్నతాధికరులు ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు టీఎస్ ఆర్టీసి సంస్థ అధునతన స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. మొదటి విడతగా 16 ఏసీ స్లీపర్ బస్సులను వాడకంలో తెస్తోంది. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన ఈ బస్సులు సోమవారం నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడులోని చెన్నై మార్గాల్లో ఈ 16 కొత్త ఏసీ స్లీపర్ బస్సులను సంస్థ నడపనుంది. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కొత్త సూపర్ లగ్జరీ 630 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 8 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ 4 బస్సులను సంస్థ ప్రారంభించింది. వాటికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ



నేపథ్యంలోనే సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు అత్యాధునిక హంగులతో కొత్త ఏసీ స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. నాన్ ఏసీ స్లీపర్ బస్సుల మాదిరిగానే ఏసీ స్లీపర్ బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి'గా నామకరణం చేసింది. హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని విజయవాడ మార్గంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు ఈ కొత్త ఏసీ స్లీపర్ బస్సుల ప్రారంభోత్సవం జరగనుంది. తెలంగాణ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారు.

### కొత్త ఏసీ స్లీపర్ బస్సుల్లో ఉచిత వై-ఫై సదుపాయం!

తొలిసారిగా వాడకంలోకి తెస్తోన్న ఏసీ స్లీపర్ బస్సులకు అత్యాధునిక సాంకేతికతను జోడించడం జరిగింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బస్సుల్లో ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయాన్ని కల్పించారు. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూంనకు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురైతే పానిక్ బటన్‌ను నొక్కగానే టీఎస్ ఆర్టీసీ కంట్రోల్ రూంనకు సమాచారం అందుతుంది. ఈ సమాచారం ద్వారా వేగంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారు. 12 మీటర్ల పొడవు గల ఏసీ స్లీపర్ బస్సుల్లో లోయర్ 15, అప్పర్ 15తో 30 బెర్తుల సామర్థ్యం ఉంది. బెర్త్ ల వద్ద వాటర్ బాటిల్ పెట్టుకునే సదుపాయంతో పాటు మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంటుంది. ప్రతి బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ అధికారులు వెల్లడించారు. ఈ బస్సుల్లో ఉచిత వై-ఫై సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని, గమ్యస్థానాల వివరాలు తెలిపేలా బస్సు ముందు, వెనక ఎల్ఈడీ డిస్ ప్లే బోర్డులుంటాయని, ప్రయాణికుల భద్రతకు బస్సుల్లో సెక్యూరిటీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రతి బస్సుకు రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. అత్యాధునికమైన ఫైర్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టం(ఎఫ్ డీఏఎస్) ఏర్పాటు చేయడం జరిగింది. బస్సులో మంటల చెలరేగగానే వెంటనే ఇది అప్రమత్తం చేస్తుంది. ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం ఈ కొత్త ఏసీ స్లీపర్ బస్సుల్లో ఉంటుంది.



## గాంధీ భవన్‌లో జరిగిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్

**కామేపల్లి మార్చి 26(విజయం న్యూస్)**

రాహుల్ గాంధీని పార్లమెంటుకు అనర్హులుగా ప్రకటించడాన్ని నిరసిస్తూ ఆదివారం గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యాగ్రహం నిర్వహించింది. మాణిక్‌రావ్ ఠాక్రే రోహిత్ చౌదరి,కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీ వీహెచ్ఆర్, పొన్నాల, జానా రెడ్డి, జగ్గా రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్ మూరి వెంకట్, ఎస్సి సెల్ అధ్యక్షులు నగరిగిరి ప్రీతం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులతో కలిసి సభకు హాజరై ప్రసంగించారు. దేశ ప్రజల కోసం పోరాడుతున్న మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గొంతును అణిచివేసేందుకు బిజెపి కుట్రపూరితంగా ప్రయత్నిస్తోందని, మోడీ- అదానీ జాతీయ ఆస్తులను బట్టబయలు చేసిందని వారంతా విమర్శించారు.



## నూతన దంపతులకు మాజీ ఎంపీ పొంగులేటి ఆశీర్వాదం

**తల్లాడ మార్చి26 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని నారాయణపురంలో నూతన దంపతులను ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. ఇటీవల వివాహం చేసుకున్న బాలకృష్ణారెడ్డి, లక్ష్మీప్రసన్న దంపతులకు ఆయన అక్షింతలు వేసి ఆశీర్వదించారు. సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రమల వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రి నరసింహారావు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంకల్ప దీక్షలో మండల కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ మార్చి26 (విజయం న్యూస్)**

ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడంపై సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు,కటికి నరసింహారావు,భూక్యా అంజయ్య, షేక్ జమాల్, ఎక్కిరాల గోపయ్య,తెలపుట్ల నాగేశ్వరరావు,తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచ్చ శ్రీనివాస్ యాదవ్‌పై హత్య ప్రయత్నం చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి మార్చి26( విజయం న్యూస్)**

కత్తిపోట్లతో హత్యయత్నానికి గురై కొత్తగూడెం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ను అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ..హత్య ప్రయత్నం చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, తన సొంత డబ్బులతో ఐదు కోట్ల రూపాయలతో ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయమును నిర్మిస్తున్నారని, మచ్చ శ్రీనివాస్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంతమంది ప్రోత్సాహంతో దుండగులు భౌతికంగాదాడి హత్య చేయాలని చూడటం దుర్మార్గమైన చేష్టలుగా, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు.వారిపై 307 యాక్ట్ ప్రకారం చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో అఖిలభారత యాదవ మహాసభ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనారిటీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ వల్లపు యాకయ్య, కోదాడ శ్రీను, నక్కన బోయిన శ్రీనివాస్, పుట్ట ఉపేందర్, యాదవ్ మహాసభ రాష్ట్ర నాయకులు వెంకన్న యాదవ్, ప్రభాకర్, వెంకన్న, సుంకర బోయిన సత్యనారాయణ, మరియు యాదవ సంఘం నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## సర్పంచ్ దంపతులను సన్మానించిన మాజీ ఎంపీ పొంగులేటి

**తల్లాడ మార్చి26 (విజయం న్యూస్)**

నేషనల్ ఉత్తమ సర్పంచ్ అవార్డును, ప్రశంస పత్రాన్ని అందుకున్న తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోట్టేటి సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులను ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు రావడం పట్ల వారికి అభినందనలు తెలియజేస్తూ శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అవార్డు రావడం ఎంతో శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పోట్టేటి జనార్దన్ రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నారపోగు వెంకటేశ్వర్లు, యర్రమల వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రి నరసింహారావు, వార్డు మెంబర్ వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.